# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 3 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


### మంచి మార్కులు సాధించి

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రామాపురం మేజర్ న్యూస్:** విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా బాగా చదివి మంచి మార్కులతో ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రామాపురం మండలం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పిల్లలు బాగా చదివి మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రస్తుత సమాజంలో కొంతమంది డ్రగ్స్ కు అలవాటు పడి తమ జీవితాలను నాశనం మిగతా 2లో

### కోట్ల రూపాయల ఖనిజాన్ని దోచుకున్న వ్యక్తులపై

## సమగ్ర విచారణ జరపాలి

**-ముగ్గు రాయి అక్రమ మైనింగ్‌ని వెంటనే ఆపాలి..**

**-బిజెపి కడప జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి**



**పులివెందుల మేజర్ న్యూస్:** కడప జిల్లాలో ముఖ్యంగా వేంపల్లి వేముల, పెండ్లిమర్రి,మండలాలలో వేల కోట్లరూపాయల ముగ్గురాయిని కొల్లగొడుతూ వారి ఆర్థిక సామ్రాజ్యాలు నెలకొల్పుకుంటూ రాజకీయాలు చేస్తున్నారు. గతంలో ఇదే వేముల మండలానికి చెందిన ఒక వ్యక్తి ఇదే విధంగా 200 కోట్ల రూపాయల ముగ్గురాయి ఖనిజాన్ని దోచుకుని ఆర్థిక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నాడు.అక్రమ గని తవ్వకాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని అప్పటి ప్రభుత్వ పెద్దలకు వాటాల రూపంలో ఇచ్చుకున్నాడు .ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మైనింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం రాజకీయాలు చేయకుండా అక్రమార్జన కోసం రాజకీయాలు ఉపయోగించుకుంటునారు గత ప్రభుత్వంలో తనకున్న కొద్దిపాటి విస్తీర్ణంలో మైనింగ్ సమాంతరంగా ఇతరుల అనుమతులు లేని మైనింగ్ లోకి చొరబడి ఖరీదైన 200 కోట్ల రూపాయల ఖనిజాన్ని దోచుకున్న వ్యక్తిపై సమగ్ర విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్ , అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేశ్వర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి ,పులివెందుల మండల అధ్యక్షుడు వై .నవీన్ , విష్ణు ,కిసాన్ మోర్చాఉపాధ్యక్షులు పగడాల రాజశేఖర్ పాల్గొన్నారు.

### అన్నమాచార్య కథలు(పార్ట్-3)

## ఊరికి ఉపయోగపడని టీటీడీ



**- స్పిరిచ్యువల్ సిటీగాని తాళ్లపాక**

**- 16 ఏళ్ల క్రితమే రూ.6.90 కోట్లు నిష్ఫలం**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

2008లో అన్నమయ్య 600వ జయంతిని పురస్కరించుకుని తాళ్లపాకను ఆధ్యాత్మిక నగరం(స్పిరిచ్యువల్ సిటీ)గా అభివృద్ధి చేయాలని 2007లో టీటీడీ పాలకమండలి నిర్ణయించింది. అందులో భాగంగా 108 అడుగుల అన్నమయ్య విగ్రహం, థీం పార్కు ఏర్పాటుతో పాటు రాజంపేట శివార్లలో హైవే పక్కనున్న తాళ్లపాక ఆర్చివద్ద నుంచి ఊర్లోకి డబుల్ రోడ్డు వేయించాలని కూడా ప్రతిపాదించింది. ఆ మేరకు 2007 నవంబరులో అన్నమయ్య జయంతి ఉత్సవాల ప్రచారం కోసం రూ.50 లక్షలు, విగ్రహం, పార్కు ఏర్పాటుకు రూ.2 కోట్లా 90 లక్షలు, డబుల్ రోడ్డుకు మూడున్నర కోటి రూపాయలు కేటాయించింది. అంటే అన్నమయ్య కోసం వేంకటేశ్వరస్వామి 2007లోనే అక్షరాలా ఆరు కోట్లా తొంభై లక్షలు కేటాయించారు.(టీటీడీ అధికారిక వెబ్ సైటులోకి వెళ్లి పై వరుసలో స్వామివారి ఫొటో పైన కనిపించే టీటీడీ మేనేజ్మెంటులోకి వెళ్లి అక్కడ బోర్డు రెజల్యూషన్స్ లోకి వెళ్తే సంవత్సరాలు, నెలల వారీగా వివరాలు ఉంటాయి. 2007-2008 నవంబరులోకి వెళ్తే 380,388, 390నెంబర్లలో ఈ వివరాలు దొరుకుతాయి). అయితే అన్నమయ్య విగ్రహం, పార్కు ఊరికి దూరంగా పెట్టేశారు. దీనివల్ల ప్రచార ఖర్చు కూడా ఊరికి ఉపయోగపడలేదు. ఇక డబుల్ రోడ్డు సంగతి దేవుడెరుగు. ఇలా ఆ ఆరు కోట్లా 90 లక్షల్లో తాళ్లపాక అభివృద్ధికి ఉపయోగపడిన రూపాయి లేదు. పైగా చాలా మంది అన్నమయ్య విగ్రహాన్ని చూసి మళ్లీ తాళ్లపాక దాకా ఎందుకులే అని వెళ్లిపోతున్నారు. అంటే టీటీడీ కోట్లు పోసినా అన్నమాచార్యుని ఊరికి ఉపయోగపడలేకపోయింది.

**ఒకరిద్దరి స్వార్థం వల్లే...**

తాళ్లపాకను స్పిరిచ్యువల్ సిటీగా చూడాలన్న టీటీడీ ఆకాంక్షకు ఒకరిద్దరు పలుకుబడి కలిగిన పెద్దలు అడ్డు తగిలారు. కేటాయించిన నిధుల్లో సగానికి పైగా తమ పేరు ప్రతిష్టలు, స్వార్థ ప్రయోజనాలకు అనుగుణంగా రోడ్డు పక్కన వెచ్చింపజేశారు. తాళ్లపాక చెరువులోను, రోడ్డు పక్కల భూకబ్జాలు చేస్తూ కూర్చున్న ఓ రెవెన్యూ రిటైర్డ్ ఉద్యోగికి మాత్రం ఈ ప్రాజెక్టు బాగా కలిసొచ్చింది. భూముల విలువ బాగా పెరిగిపోవడంతో మిగతా 2లో

## పుట్టినరోజున ఎమ్మెల్యేపై ఉప్పొంగిన అభిమానం

**- భారీ కటౌట్ తో ప్రత్యేకత చాటిన బీదం గురునాథ్ యాదవ్**





**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే షాజహాన్ బాషాపై నాయకులు,కార్యకర్తల అభిమానం ఉప్పొంగింది. శనివారం రాత్రి చిప్పిలికి చెందిన టిడిపి యువ నాయకులు బీదం గురునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జహా జన్మదిన వేడుకలు మిన్నంటాయి. ముఖ్యంగా 43 అడుగుల భారీ కటౌట్ ఏర్పాటు చేసి ఎమ్మెల్యేపై గురునాథ్ యాదవ్ తన అభిమానాన్ని చాటుకున్నారు.సీఎం చంద్రబాబు సంబేపల్లె పర్యటన అనంతరం నేరుగా చిప్పిలికి వెళ్లిన ఎమ్మెల్యేకి గురునాథ్ యాదవ్ నేతృత్వంలో మంగళ మిగతా 2లో

### కొత్త సరుకే రుచి,,,

## పెత్తనం కోసం ఆరాటం,,,

**-సైకిల్ స్టాండ్‌లో అన్ని ఫ్యాన్లే,,,**



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఓనమాల రాని వాడికి ఐఏఎస్ ఉద్యోగం వచ్చినట్లు కొన్ని నియోజకవర్గాలలో నాయకులకు రాజకీయాలలో ఓనామాలు తెలియకపోయినా నియోజవర్గ నాయకులు అండదండలతో బాగానే వెనకేసుకోవడమే కాకుండా ఏళ్ల తరబడింది పార్టీ కోసం పనిచేసిన వారికి పట్టపగలే చుక్కలు చూపిస్తున్నారు. నమ్ముకున్న నాయకుల కళ్ళు కప్పి కొందరు నాయకులుగా చలామణి అవుతూ అటు పార్టీకి పనిచేసిన వారిని, ఇటు పార్టీని నట్టేట ముంచేందుకు సిద్ధమయ్యారు. అన్నమయ్య జిల్లాలో కొన్ని నియోజకవర్గాల్లో అయితే ఇటీవల కాలంలో గతంలో వైసిపిలో టిడిపిని ఊచకోత కోసి నాయకులను కార్యకర్తలను రాష్ట్ర కష్టాలు పెట్టిన నాయకులకి అధికార పార్టీ నాయకులు రెడ్ కార్పెట్ పరిచి మరి స్వాగతం పలుకుతుండడం చూస్తుంటే ఒకే పార్టీలో ఉన్న నాయకుల కంటే ఏ ఎండకు ఆ గొడుగు పట్టే మిగతా 2లో

## జిల్లా స్థాయిలో వేదిక్ మ్యాథ్స్‌లో సత్తా చాటిన చరిత



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరుకు చెందిన గణిత లెక్చరర్ రామ నరసింహులు కుమార్తె ఎ.చరిత వేదిక్ మ్యాథ్స్ వాల్యూం 5 నందు జిల్లా స్థాయిలో తన సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యిందని ఒక ప్రకటనలో తెలిపారు. చరిత ఇప్పుడే కాక ఇంతక ముందు జాతీయ స్థాయి వేదిక్ మ్యాథ్స్ వాల్యూం 3 నందు ప్రథమ స్థానంలో నిలిచి అంతర్జాతీయ స్థాయి వేదిక్ మ్యాథ్స్ వాల్యూం 3 కి ఎంపిక అయ్యిందని చరిత తండ్రి అయినటువంటి రామ నరసింహులు తెలిపారు. చరిత ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకి కూడా ఎక్కిన విషయం గమనార్హం. తన కుమార్తెను చూసి తల్లిదండ్రులుగా చాలా గర్వ పడుతున్నాము అని ఆయన అన్నారు.

## ఆపస్ ఆధ్వర్యంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు రాయచోటిలోని డైట్ కళాశాల నందు నిర్వహించడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులు పరుశురాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ విద్యా దాయిని అయిన సరస్వతి పుట్టిన రోజును వసంత పంచమిగా జరుపుకుంటామని ఈరోజు నుంచి వసంత రుతువు ప్రారంభమవుతుందన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఫిబ్రవరి 2,1982 సంవత్సరంలోప్రారంభించారు, సంస్థాపన దినోత్సవం ను మనం ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంస్థ ఆపస్ అన్నారు .రాష్ట్ర కార్యదర్శి మధుమతి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న మనం సరస్వతి పుత్రులమని ఈరోజు సరస్వతి పూజ చేసుకోవడం మన కర్తవ్యం అన్నారు. అనంతరం సరస్వతి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించి హాజరైన మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ తిరుపతి సహ కార్యవాహ రాజేంద్ర , ఆపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు ,జిల్లా సహాధ్యక్షులు నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శి బాలాజీ ,జిల్లా ఉపాధ్యక్షురాలు గోవిందమ్మ ,నాయకులు మల్లికార్జున ,గంగన్న ,సుధాకర్, కవిత ,సుశీల, రామాంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ఫీజుపోరుకు పిలుపునివ్వడం హాస్యాస్పదం

**- టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పూరి రమేష్ విమర్శలు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వైకాపా అధినేత మాజీ సీఎం వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఫిబ్రవరి 5న ఫీజుపోరు పేరిట చేస్తున్న దొంగ ఉద్యమాలను ఆపాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పూరి రమేష్ పేర్కొన్నారు.ఆదివారం మదనపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో 2 వేల కోట్లు బకాయిలు పెండింగులో పెట్టి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల జీవితాలు నాశనం చేశారని ఆరోపించారు.ఫీజు పోరు పేరుతో జగన్ రెడ్డి ధర్నాకు పిలుపునివ్వడం హాస్యస్పదంగా ఉందన్నారు.తెలుగుదేశం ప్రభుత్వంలో 16 లక్షల మంది విద్యార్థులకు రియంబర్స్మెంట్ ఇస్తే గత వైసిపి ప్రభుత్వంలో విడతల వారీగా తొమ్మిది లక్షల మంది విద్యార్థులకు మాత్రమే ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడంతో ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలలకే 788 కోట్లు విడుదల చేసి 10 లక్షల మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇప్పించి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకే దక్కుతుందన్నారు.జగన్మోహన్ రెడ్డి తన ఉనికిని చాటుకోవడానికి ఫీజుపోరు పేరుతో రోడ్డుపైకి రావాలని ప్రయత్నిస్తున్నాడని,ఫీజు పోరు పేరుతో రోడ్డుపైకొచ్చి దొంగ నాటకాలు ఆడితే జగన్మోహన్ రెడ్డిని విద్యార్థులు తరిమికొట్టడం ఖాయమని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కుమార్ శేఖర్,టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కె.రాజేష్,వక్కలగడ్డ రెడ్డిప్రసాద్,గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజున ఎమ్మెల్యేపై ఉప్పొంగిన అభిమానం

(మొదటి పేజీ తరువాయి)హారతులతో,పుష్పవర్షం కురిపించి అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గురునాథ్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల మెచ్చిన నాయకుడు,మనసున్న మారాజు ఎమ్మెల్యే షాజహాన్ బాషా కొనియాడారు.ఆయనపై ప్రజాభిమానం ఎన్నటికీ తరగదన్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే జహాకు మరెవ్వరూ సాటి రారన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిప్పిలి తనకు ఎప్పుడూ ప్రత్యేకమన్నారు.ఇక్కడి ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని చిరకాలం గుర్తించుకుంటానన్నారు. ముఖ్యంగా గురునాథ్ యాదవ్ టిడిపి కార్యక్రమాలను చక్కగా నిర్వహిస్తున్నాడని కితాబునిచ్చారు.గతంలో ప్రచారానికి వచ్చినప్పుడు టెంకాయలతో రూపొందించిన భారీహారంతో తనకు స్వాగతం పలికిన అంశాన్ని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో అధర్వపీఠం శివశంకర్, వెంకట రమణ గంగులు,గంగిరెడ్డి, చంద్రశేఖర్, దామోదర్, శంకర,జెసిబి మధు సూదన్ రెడ్డి,జీవి నాయుడు,బెల్లె రెడ్డి ప్రసాద్, మల్లికార్జున మనోజ్,రాజశేఖర్,సంఘమిత్ర, దేవి,రాధ,ఖాదర్,బాషా,కిరణ్ కుమార్,సాహిద్, బావాజాన్, నవీన్,నయాజ్,శీనా నాయక్,ఎమ్మార్పీఎస్ వాసు,జంగాల వెంకటరమణ,శశి,శీనా, రెడ్డి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)చేసుకుంటున్నారని అలాంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఇప్పటి నుంచే ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష సాధన దశగా ముందుకు వెళ్లినట్లయితే అనుకున్నది సాధించవచ్చునన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారని తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చేందుకు ఇప్పటినుంచే క్రమశిక్షణతో ఎదగాలన్నారు. గతంలో ఈ పాఠశాలలో చదివి ఎంతోమంది వివిధ హోదాలలో ఉన్నారని వారందరూ నేడు పూర్వ విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరికి ఉపయోగపడని టీటీడీ

(మొదటి పేజీ తరువాయి)అన్నమయ్య విగ్రహానికి నలువైపులా కబ్జాలు చేసి కాలేజీలు, హాస్టళ్లు, కళ్యాణమండపాలు కట్టేసుకుంటూ పోతున్నాడు.

**తాళ్లపాక అభివృద్ధి ఆకాశాన్నంటి ఉండేది**

వేంకటేశ్వర స్వామి వడ్డీకాసులవాడు కాబట్టి 2007లో తాళ్లపాకకు కేటాయించిన ఆయన సొమ్ము రూ.6.90కోట్ల రూపాయలు ఇప్పుడు ఎంత అవుతుందో లెక్కలేసి చూస్తే... రెండు రూపాయల ధర్మ వడ్డీ ప్రకారం మూడేళ్లకు ఒకసారి బాండు ఎత్తి రాయిస్తూ వచ్చినా ఇప్పటికి దాదాపు రూ.150 కోట్లు అవుతుంది. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడు రూ.150 కోట్లతో తాళ్లపాకను ఎంత అభివృద్ధి చేయవచ్చో అంత అభివృద్ధి 15 సంవత్సరాల క్రితమే జరిగి ఉండేది. అప్పట్లోనే అంత అభివృద్ధి జరిగి ఉంటే తాళ్లపాక ఈ పాటికి ఎంత వృద్ధిలోకి వచ్చుండేది. మధ్యలో ఎప్పుడోకప్పుడు మూడు చెరువులనూ సుందరీకరించి ట్యాంక్ బండ్ లెక్కన తీర్చిదిద్ది ఉంటే పర్యాటకులను ఎంతగా ఆకర్షించి ఉండొచ్చు. రెండు విశ్రాంతి భవనాలు నిర్మించి ఉంటే ఈ దారిలో దూరాభారం నుంచి తిరుమలకు వెళ్లేవారు కొందరైనా తాళ్లపాకలో బస చేసేవారు కాదా? ఇలాంటివన్నీ జరిగి ఉంటే గ్రామానికి ఎంత ఆధ్యాత్మిక శోభ వచ్చేది? ఊరు ఎంత విస్తరించి ఉండేది? ఇంటి స్థలాలు, వ్యవసాయ పొలాల రేట్లు ఎంతగా పెరిగి ఉండేవి? అభివృద్ధి ఫలాలు ఊర్లో ప్రతి ఒక్కరికీ అంది ఉండేవి. స్థలాలు కనీసం రెట్టింపు అయ్యేవి. ఒక్కొక్కరు ఎంత నష్టపోయారో లెక్కలేసుకుంటే ఊర్లోళ్లకు ఊపిరాడుతుందా?

## చంద్రబాబుని విమర్శించే అర్హత పాపాల పెద్దిరెడ్డి లేదు

**-టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడా విజయ శేఖర్ రెడ్డి**



**రాజంపేట ,మేజర్ న్యూస్:**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను విమర్శించే అర్హత పాపాల పెద్దిరెడ్డికి లేదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడా విజయ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేటలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాండ,ల్యాండ్, వైన్, మైన్, ఆఖరికి మట్టి మాఫియా అని కూడా వదలకుండా వేల కోట్లు దోచుకున్న పాపాల పెద్దిరెడ్డి చరిత్ర రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై అంగళ్ళసాక్షిగా దాడిచేయించి భయభ్రాంతులకు గురిచేయాలని ఈ పెద్దిరెడ్డి కుటుంబం ప్రయత్నించింది. సరిగ్గా పెద్దిరెడ్డి సొంత నియోజకవర్గం లోనే అడుగు పెట్టలేని విధంగా రాష్ట్ర ప్రజలు తీర్పునిచ్చారని ఆయన గుర్తు చేశారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో పెద్దిరెడ్డి అండ్ ఫ్యామిలీ చేయని తప్పులు అరాచకాలు లేవని ఫలితంగా టిడిపి నాయకులు కార్యకర్తలపై పోలీసులను అడ్డుపెట్టుకొని 307 క్రింద తప్పుడు కేసులు పెట్టి టిడిపి కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసారని మేడా విజయ శేఖర్ రెడ్డి తెలిపారు.

**పాపాల పెద్దిరెడ్డి ఫ్యామిలీతోనే వైసీపీ 11 సీట్లకు పడిపోయింది..!!!**

పాపాల పెద్దిరెడ్డి ఫ్యామిలీతోనే వైసీపీ జగన్ మోహన్ రెడ్డి పార్టీ 11 సీట్లకు పడిపోయిందని రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలను ఎంపీలను ప్రజా ప్రతినిధులను మోహన్ రెడ్డిని కలవనియకుండా నియంతల వ్యవహరించి వైసిపి పార్టీని భూస్థాపితం చేసిన ఘనత ఈ పెద్దిరెడ్డి కుటుంబానికే దక్కుతుందని మేడా విజయ శేఖర్ రెడ్డి విరుచుకుపడ్డారు.

**నారా లోకేష్ రెడ్ బుక్‌లో పెద్దిరెడ్డి ఫ్యామిలీ...!!**

నారా లోకేష్ రెడ్ బుక్ లో పెద్దిరెడ్డి ఫ్యామిలీ ఉందని పెద్దిరెడ్డి పాపాల చిట్టా ఒక్కొక్కటిగా పూర్తి అధ్యయనం చేశారని పెద్దిరెడ్డి ఫ్యామిలీ అరాచకాలను ఒక్కొక్కటిగా లోకేష్ రెడ్డి బుక్ లో మొదటి పేజీలోనే పెద్దిరెడ్డి పాపాల చిట్టా ఉందని కచ్చితంగా పెద్దిరెడ్డి పాపాలు పండే రోజు అతి త్వరలోనే ఉందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడా విజయ శేఖర్ రెడ్డి మీడియా సాక్షిగా చెప్పారు. రాష్ట్రంలో పెద్దిరెడ్డి కుటుంబం చేయని అక్రమాలు, అరాచకాలు లేవని పెద్దిరెడ్డి దగ్గర ఉండే గుండాలను చూసి భయపడేవాడు ఎవడు లేడని ఆయన హెచ్చరించారు.

**అధికారం లేకపోతే పెద్దిరెడ్డి ఫ్యామిలీ పిల్లులే..!**

పెద్దిరెడ్డి ఫ్యామిలీకి అధికారం లేకపోతే ఇంట్లో పిల్లుల వీధిలో పులులు లాగా వ్యవహరిస్తారని అవసరమైతే దేశం విడిచి పారిపోవడమే వారి నైజం అని మేడా విజయ శేఖర్ రెడ్డి అన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు నల్లారి కిషోర్ రెడ్డి ఆయన అనుచరులపై 267 మందిపై తప్పుడు కేసులు పెట్టి గత ప్రభుత్వంలో పెద్దిరెడ్డి ఫ్యామిలీ నియంతల వ్యవహరించారని ఆయన పేర్కొన్నారు. పెద్దిరెడ్డి అరాచకాలను రాష్ట్ర ప్రజలు వైసిపి పార్టీని భూస్థాపితం చేశారని ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై తప్పుడు ఆరోపణలు చేయకుండా పెద్దిరెడ్డి ఫ్యామిలీ ఉండాలని ఆయన హెచ్చరించారు.

**రాజంపేట నుంచి రాయచోటికి జిల్లా కేంద్రం తరలించేటప్పుడు అమర్ నాథ్ రెడ్డి నిద్రపోతున్నాడా...!!**

రాజంపేట నుంచి రాయచోటికి జిల్లా కేంద్రం తరలించేటప్పుడు ప్రస్తుత రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి నిద్రపోతున్నాడా అని విజయ శేఖర్ రెడ్డి ప్రశ్నించారు. ఒక ఉద్యమ ఉద్యమంలోనైనా పాల్గొన్నావా ఒక ధర్నా చేసావా జిల్లా ఉద్యమం కోసం పోరాడావా అసలు జిల్లా ఉద్యమంలో నువ్వెక్కడున్నావ్ అంటూ రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి సుమారు 40 మంది పైగా మృత్యువాత పడితే అప్పటి మీ జగన్‌రెడ్డి ప్రభుత్వంలో వారికోసం ఒక్కరోజైనా నువ్వు సీఎం దగ్గరికి వెళ్లి న్యాయం చేయాలని కోరావా, సహాయం చేసావా అంటూ మీడియా సాక్షిగా నిలదీశారు. జిల్లా పరిషత్ చైర్మన్ గా పదవి అనుభవిస్తూ కోట్ల రూపాయలు దోచుకున్నావ్.. నువ్వు ఎక్కడైనా డెవలప్మెంట్ చేసావా కేవలం నీ సంపాదన కోసమే పదవి కాంక్షతో రాజంపేట నియోజకవర్గ ప్రజలను తాకట్టుపెట్టి పదవి పొందావంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని మేడా విజయశేఖర్‌రెడ్డి హెచ్చరించారు.

## పెత్తనం కోసం ఆరాటం,,,

(మొదటి పేజీ తరువాయి)నాయకులకే విలువ బాగుందని పలువురు చమత్కరించుకుంటున్నారు. కష్టపడ్డ పాత సరుకు కంటే కొత్త సరుకుకే విలువ ఇస్తూ నాయకులు ఓనమాలు రాని వ్యక్తులకు పెత్తనం ఇవ్వడంతో పేనుకు పెత్తనమిస్తే తలంతా గొరిగింది అన్నట్లు 8 నెలల్లోనే కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి తయారయింది. అసలు నాయకులు ఇలాంటి వారిని ఎందుకు నమ్ముతున్నారు అంటే వినిపించే ఒకే ఒక సమాధానం నమ్మకం. కానీ నమ్మకం కంటే అనేక సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్న వారికి పెత్తనం ఇస్తే వారికి రాజకీయాలపై స్థానిక నాయకులపై అవగాహన ఉంటుందని, అలాకాకుండా రాజకీయాల్లో ఓనమాలు కూడా రాని వ్యక్తులకు పెత్తనం ఇస్తే ప్రతి పనికి, కార్యక్రమానికి అడగాల్సిన పరిస్థితి వస్తుందనే ఉద్దేశంతో పార్టీ భ్రష్టు పట్టిపోయినా పర్వాలేదు, తమ పబ్బం గడిస్తే చాలు అనే విధంగా చాలామంది వ్యవహరిస్తున్నారు.

**సైకిల్ స్టాండ్‌లో ఫ్యాన్ జోరు,,,**

ప్రస్తుతం ఎక్కడ చూసినా నియోజకవర్గాలలో తెలుగు కాంగ్రెస్ అనుబంధం స్పష్టంగా కనిపిస్తుంది. అది ఎంతలా అంటే వైఎస్ఆర్సిపి నాయకుల చేతిలో టిడిపి నాయకులు పనిచేసే అంతలా. మొన్నటి వరకు వైసీపీలో పదవులు అనుభవించి, ఎలక్షన్లో కూడా వైసీపీకి పనిచేసి, ఎలక్షన్ ముందు టిడిపి నుండి వైసీపీ కండువాలు కప్పుకున్న వారికి కూడా ఇప్పుడు టిడిపిలో అత్యంత ఆదరణ మర్యాద లభిస్తున్నాయి. మరి ఎప్పటి నుండో టీడీపీలో ఉన్న తమ నాయకులకు టికెట్లు రాకపోయినా, పార్టీ సింబల్ ని నమ్ముకుని పనిచేసిన వారికి మాత్రం మొండి చేయి కనిపిస్తుంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో అధికార పార్టీ నాయకులు సొంత కార్యకర్తల కంటే వైసీపీ కార్యకర్తలకు అధిక మర్యాద ఇస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. మరి చూడాలి భవిష్యత్తులో వారు చేసే జిమ్మిక్కులు.

# డాక్టరేట్ అవార్డుతో బాధ్యత పెరిగింది



– పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘ ఉపాధ్యక్షుడు వాహిద్

**పుల్లంపేట, మేజర్‌న్యూస్** : పుల్లంపేట మండలం ఎస్‌బివిడి సభా ప్రాంగణము నందు విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షుడు మల్లు సుబ్బనరసారెడ్డికి హైదరాబాద్ లోని మినిస్ట్రీస్ ఆఫ్ ఫ్రెండ్షిప్ వారు డాక్టరేట్ ఇచ్చిన సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం ఉపాధ్యక్షుడు ఎస్ఎండి వాహిద్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు వాహిద్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షుడు మల్లు సుబ్బనరసారెడ్డి డాక్టరేట్ రావడం గర్వకారణం. మేము చేసిన సేవలు మా సంఘ అభివృద్ధిలో కీలక పాత్రపోషించాయని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు మా సంఘం ద్వారా నిర్వహించి దివ్యాంగులకు ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు . కోశాధికారి నరసింహులు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సాహిస్తే ఎంతటి విజయాలను ఐనా సాధించటం వీలవుతుందని రాబోయే రోజుల్లో మేము చేసే సేవా కార్యక్రమాలకు ఈ అవార్డు మాకు ఎంతో ఉత్సాహాన్ని నింపుతుందని తెలియజేశారు . ఈ సన్మాన కార్యక్రమంలో సంఘ జాయింట్ సెక్రెటరీ అబ్దుల్ మజీద్ , సభ్యులు జ్యోతీశ్వర్,శ్రీనివాసులు, ఆనంద్, వాలంటీర్లు నాగార్జున, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ వార్డెన్ ఎం.వెంకటేష్ సేవలు ప్రశంసనీయం



– బిసి సంఘాల ప్రతినిధులచే ఘనసన్మానం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** జనవరి 26వ తేదీన అన్నమయ్య జిల్లా హెడ్ కోటర్స్ నందు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ హాస్టల్ వార్డెనుగా ప్రశంసా పత్రం అందుకున్న బీసీ హాస్టల్ వార్డెన్ ఎం.వెంకటేష్ బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేశారు.విద్యారంగంలో ఎంతో మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతూ నిరంతరం సమాజ సేవలో ఎప్పుడూ ముందు వుండే బీసీ హాస్టల్ వార్డెన్ ఎం.వెంకటేష్ సేవలను ప్రశంసిస్తూ ఆదివారం బిసి సంఘాల ఆద్వర్యంలో యూత్ కరాటే క్లబ్ కార్యాలయం నందు ఘనంగా సన్మానించారు.గజమాల అలంకరించి దుశ్శాలు వతో సన్మానించారు. ఈ సందర్భంగా బిసి సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ నేటి యువతకు బీసీ హాస్టల్ వార్డెన్ ఎం.వెంకటేష్ ఆదర్శనీయ మన్నారు. ఆపదలో ఉన్న బిసి సభ్యులకు ఆర్థిక సాయం అందించడమే కాకుండా ఎన్నో ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించారని వివరించారు. సన్మానం అనంతరం బీసీ హాస్టల్ వార్డెన్ ఎం.వెంకటేష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఘన సన్మానం నిర్వహించి బిసి సంఘాల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్ సురేష్,పాలఏకరి సంఘం నాయకులు జన్నే రాజేంద్ర నాయుడు, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, వికలాంగుల సంఘం నాయకులు మౌలాలి,యాదవ సంఘం నాయకులు నరసింహ యాదవ్,రజక సంఘ నాయకులు వెంకటరమణ,బీసీ కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కుటంబసభ్యులపై అసత్య ఆరోపణలు తగదు

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :**
పుల్లంపేట మండలపరిధిలోని అనంతంపల్లి సర్పంచ్ ఐపి పెట్టామని ఇటీవల ప్రచురించిన వార్త కథనం చాలా అవమానకరమని, కారణాలు ఏదైనా ప్రజల వద్ద తీసుకొన్న సొమ్ము తిరిగి చెల్లించకుండా ఈ రకంగా ఐపీ పెట్టి ఎగరకొట్టడం మా తల్లితండ్రులకు,కుటుంబానికే అవమానకరమని మాజీ వైస్ సర్పంచ్ విజయ రత్నాకర్ రెడ్డి ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు అయితే తప్పు చేసిన వారిపై మాత్రమే ఆరోపణలు చేయాలని, అలా కాకుండా మొత్తం కుటుంబ



సభ్యులపై ఆరోపణలు చేయడం బాధాకరమని, ఓ దినపత్రికలో వచ్చిన వార్త కథనంలో మేము ఎర్ర చందనం స్మగ్లింగ్‌చేసినట్టుభూములు ఆక్రమించినట్టు ప్రచురితమైన వార్త కథనం పచ్చిఅపద్ధంఅసత్యంఅని,మా కుటుంబ సభ్యులు ఎవ్వరుకూడా అక్రమ మార్గంలో ఒక్కరూపాయి సంపాదించ లేదని నాపై ఇటీవల ప్రచురితమైన తప్పుడు వార్త కథనాన్ని నేను ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల మా కుటుంబం పై ప్రచురించిన వార్త కథనం ప్రచురించేటప్పుడు వాస్తవాలు తెలుసుకుని ప్రచురించాలని, మా తల్లితండ్రులుఉపాధ్యాయులు నిజాయితీగా జీవించారనీ , వారిపై కూడా అసత్యాలుప్రచురించడంబాధ కలిగించిందని కావున నాపై వార్తప్రచురించినవార్తను సరిదిద్దుకో వాలన్నారు. సర్పంచ్‌తప్పుచేసివుంటేసర్పంచ్ వరకే వార్త కథనం ప్రచు రించాల కానీ ఇలా కుటుంబసభ్య లందరిపై వార్త కథనం ప్రచురించడం సరైన విధానం కాదని వాపోయారు. అతి త్వరలోనే ప్రజల ముందర తమ నిజాయితీలు నిరూపించుకుంటామని, కుటుంబంలోఒక్కరుచేసినతప్పుకు అంద రిని బాధ్యతలచేయడం బాధాకరమన్నారు.

# జాయింట్ యాక్షన్ కమిటీ అన్నమయ్య జిల్లా చైర్మన్‌గా నల్లగొల్ల గంగాధరం

**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ :**
ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ అన్నమయ్య జిల్లా చైర్మన్ నల్లగొల్ల గంగాధరం నియమిస్తూ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మరియు జాతీయ ఎస్సీ ఎస్టీ సభ్యులు మామిడి సుదర్శన్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్లగొండ గంగాధర మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను అన్నమయ్య జిల్లా ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్‌గా నన్ను నియ



మించినందుకు మామిడి సుదర్శన్‌కు ధన్యవాదాలు తెలియ జేశారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన పర్యటించి యువతను చైతన్యపరిచి ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు. మరియు అన్ని వర్గాలు న్యాయమైన వర్గీకరణ పక్షాన నిలబడాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్లు : బిజెపి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కేంద్రంలోనూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ చేయడానికి ఒక కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఇందుకోసం జస్టిస్ ఉష మెహర కమిషన్ఇచ్చినసూచనలు పరిగణలోకి తీసుకోవాలిఐఏఎస్ ఐపీఎస్ ఐఆర్ఎస్ ఉద్యోగాలతోపాటు సెంట్రల్ సర్వీసెస్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ బ్యాంక్ రైల్వే విమానయాన శాఖ ఎల్ఐసి కోర్టులు అన్నిప్రభుత్వ రంగ కంపెనీలలో ఎస్సీ వర్గీకరణఅమలుచేయాలికేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలుఎన్ఎస్ ఎఫ్డిసిలోన్స్ పరిశ్రమల లోన్స్‌లో వర్గీకరణ అమలు చేయాలి. దేశంలో 33 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో దాదాపు 1097 ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేయాలిఅన్ని రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి వారన్నారు.

# విశ్వహిందూ పరిషత్ రైల్వే కోడూరు ప్రఖండ కార్యదర్శిగా ఉమ్మల రాజు సురేష్ రాజు

**రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :**
అన్నమయ్య జిల్లా విశ్వహిందూ పరిషత్ జిల్లా సమావేశం రాజంపేట లోని సరస్వతీ విద్యా మందిర్ లో నిర్వహించారు.ఈ సమావేశంలో విభాగ్ కార్యదర్శి శ్రీనివాస్ నాయకుడు, ప్రాంత బజరంగ్దళ్ పెంచల్ రెడ్డి , జిల్లా కార్యదర్శి రెడ్డి రాజు, సహకార దర్శి మల్లికార్జున, రైల్వే కోడూరు అధ్యక్షులు వెంకట రెడ్డి విశ్వహిందూ పరిషత్ రైల్వే కోడూరు ప్రఖండ కార్యదర్శిగా ఓబులవారి పల్లె మండలం బొమ్మవరంకి చెందిన ఉమ్మల రాజు సురేష్ రాజుని నియమించారు. బజరంగ్దళ్ సంయోజక్ గా ఎల్లటూరివెంకయ్యరాజు సాహసం యోజిక్ కరుణాకర్ రెడ్డి ని నియమించబడ్డాడు. ఈ కార్యక్రమంలో జిల్లా పదాధికారులు,అజిల్లాలోనిఅన్ని ప్రఖండఅధ్యక్షులుకార్యదర్శులు హాజరైనారు.



# జాతీయస్థాయి అవార్డు అందుకున్న పఠాన్ మహమ్మద్ ఖాన్



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : తమిళనాడులోని తిరుపత్తూరులో అలరించిన జాతీయ స్థాయి ఉర్దూ కవి సమ్మేళనంలో మదనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్‌గా పనిచేస్తున్నపఠాన్ మహమ్మద్ ఖాన్ కు జాతీయస్థాయి ఆషిఖ్–ఏ–రసూల్ అవార్డు లభించింది.శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు తమిళనాడులోని తిరువత్తూరులో నిర్విరామంగా అఖిల భారత ఉర్దూ కవిసమ్మేళనంజరిగింది.ఈ సందర్భంగా తమిళనాడు అంజుమన్ –ఏ–మొహిబ్బాన్–ఏ– ఉర్దూ సంస్థఅధ్యక్షుడు సయ్యద్ మజహర్ పిరా,కార్యదర్శి అన్వర్ ఖాదరీలు జాతీయస్థాయిలో మహమ్మద్ ఖాన్ ఉర్దూ సాహితీసేవలనుకొనియాడారు.అనంతరంఆయనకుశాలువ,జ్ఞాపికతో సత్కరించిజాతీయస్థాయిఅవార్డునుప్రదానంచేశారు.కార్యక్రమంలోవివిధ రాష్ట్రాలకుచెందినఉర్దూకవులు,సాహితీవేత్తలు,భాషాభిమానులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యాన్ని సీజ్ : ఆరుగురు ముద్దాయిలు అరెస్టు

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గంలో కల్తీ మద్యాన్ని తయారు చేసి సరఫరా చేస్తున్న ముఠాను రైల్వే కోడూరు ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి శనివారం 920 మద్యం సీసాలు, ఒక కారు, ప్రింటర్, ఖాళీ బాటిళ్లు, వాటి మూతలు, స్టిక్కర్లు, 35 లీటర్ల మోతాదు గల 23 స్పిరిట్ డబ్బాలు, 6 గురు ముద్దాయి లను అరెస్టు చేశారు. 50 లక్షలు విలువ చేసే సామాగ్రిని శాఖ సౌఖ్యంతో పట్టుకొని మద్యాన్ని సీజ్ చేశారు.అందరూ ముఠాగా ఏర్పడి వ్యాపారం చేస్తూ దొరికిపోయారని, వీరి దగ్గర 6 లక్షల రూపాయల నగదును స్వాధీన పరుచుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.



# అవగాహన ద్వారానే సామాన్యులు సైన్స్ ఫలితాలను అందుకోవచ్చు

– జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రభు చరణ్

**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** జనవిజ్ఞాన వేదిక క్యాలెండర్లను శనివారం పట్టణంలోనిఏపీఉర్దూబాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ నవమల్లిక ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభుచరణ్‌మాట్లాడుతూసైన్స్‌పై అవగాహన పెంచడం ద్వారా సామాన్యులు సైన్స్‌ఫలితాలను అందుకోవాలనే ఆలోచనలో నుంచి రాష్ట్రంలో జన విజ్ఞాన వేదిక 1988లో ఏర్పడిందన్నారు.గత 35 సంవత్స రాలుగా తెలుగు ప్రజల్లో పనిచేస్తున్న అతి పెద్ద ప్రజాసైన్స్ ఉద్యమ సంస్థ జనవిజ్ఞాన వేదిక అని అక్షరాస్యత,సారా వ్యతిరేక ఉద్యమం,చేప మందులో అశాస్త్రీయత, పర్యావరణ హితం,ఆరోగ్య ప్రచారం నిర్వహిస్తోందని విద్యార్థుల్లో సృజనాత్మకత,సైన్స్‌పట్లఅభిరుచి పెంచేందుకు చెకుముకి మాసపత్రికను, చెకుముకి పరీక్షలను నిర్వహిస్తోందన్నారు.శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం పనిచేసే ప్రజా సైన్స్ ఉద్యమ సంస్థ జనవిజ్ఞాన వేదికలో ప్రతి ఒక్కరు చేరి శాస్త్రీయ సమాజంకోసంకృషిచేయాలన్నారు.ఉపాధ్యాయులు సోఫియా బేగం, గీతాంజలి,సురేఖ,హబీబ్,ఆజమ్,యాస్మిన్,అరుణ,నందినిలు పాల్గొన్నారు.



# అభివృద్ధితోనే ముందుకు

## సిమెంట్ రోడ్డు నిర్మాణం కొరకు భూమి పూజ - పుల్లంపేట మండలంలో ముక్కారూపానంద రెడ్డి, ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ పర్యటన



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** అభివృద్ధితోనే ప్రజల ముందుకు వస్తున్నామని, మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాలను నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలియజేశారు. ఆదివారంపుల్లంపేట మండలంలోని కొత్తపేట గ్రామంలో, ఐదు లక్షలు రూపాయలు వ్యయంతో కోనయ్యగారి పల్లి పంచాయతీ కుమారుని పల్లి హరిజనవాడ, అరుంధతి వాడ లో ఆరు లక్షల రూపాయలు నిధులతో కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆరవ శ్రీధర్‌కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేసినారు. అనంతరం వత్తలూరు గ్రామ పంచా యతీలోని మల్లెంవారి పల్లికి చెందిన బొజ్జి రెడ్డి సుబ్బారెడ్డికి సీ.ఎం.రిలీఫ్ ఫండ్‌ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని చెక్కు ద్వారా ముక్కా వరలక్ష్మి , ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆరే సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ పోలీ జగదీశ్వర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ చుండు ఈశ్వరయ్య నాయుడు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు



కేశినేనినారాయణనాయుడు,లింగుట్ల వెంకటరమణ నాయుడు, వెంకటసుబ్బయ్య యాదవ్, చిన్నం శివయ్య,శ్రీకాంత్, జనసేన నాయకులు పసుపులేటి వెంకటరమణ, రామ్మూర్తి,వర్ధన్న గారి ప్రసాద్, రామ్మూర్తి,కొండేటిచెంగయ్య,మహిళా నాయకురాలు సౌభాగ్యవతి, భీము శేఖర్ రెడ్డి, పోలు ప్రేమ కుమార్, జి కే సుబ్బారెడ్డి, సింగమాల రెడ్డయ్య రెడ్డి, మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# కల్తీ మద్యం గుట్టురట్టు

## ఇద్దరు అరెస్ట్ - భారీగా కల్తీ స్పిరిట్ స్వాధీనం




**రాజంపేట ,మేజర్‌న్యూస్ :** కల్తీ మద్యం తయారీ కేంద్రాలపై అన్నమయ్య జిల్లా రాజంపేట ప్రొహిబిషన్ , ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మెరుపు దాడులు నిర్వహించారు. రాజంపేట కేంద్రంగా కల్తీ మద్యం తయారు చేస్తున్న ఇద్దరు ముఠా సభ్యులను ఎక్సైజ్ సీఐ మల్లిక అరెస్టు చేశారు. గుట్టు చప్పుడు కాకుండా రాజంపేట మండలం బోయనపల్లి లో భారీగా కల్తీ మద్యం తయారు చేయడానికి సిద్ధంగా ఉంచిన 1500 లీటర్ల ప్రాణాంతకమైన కల్తీ స్పిరిట్ ను ఆమె స్వాధీనం చేసుకున్నారు.కల్తీ మద్యం తయారు చేస్తున్న ఓబులవారిపల్లి మండలం చిన్నంపల్లె కు చెందిన జగన్ రాజు, పెనగలూరు మండలం చక్రంపేటకు చెందిన సురేష్ కుమార్ రెడ్డి లు కేరళ రాష్ట్రంలోని దీపు పలకాయం సహాయంతో ఈ స్పిరిట్ ను తెచ్చి కల్తీ మద్యం తయారు చేయడానికి సిద్ధమయ్యారనే విషయాన్ని ముందస్తుగా తెలుసుకుని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని కడప జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ జయరాజు తెలిపారు. జగన్ రాజు, సురేష్ కుమార్ రెడ్డిలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కల్తీ మద్యం ముఠాను అరెస్టు చేసి ప్రజలకు ప్రాణాలు కాపాడినందుకు రాజంపేట ఎక్సైజ్ సీఐ మల్లిక సిబ్బందిని డిప్యూటీ కమిషనర్ జయరాజ్ అభినందించారు.

# మదనపల్లె గణితశాస్త్ర ఉపాధ్యాయుడికి విశిష్ట గౌరవం

## - తెలుగు వెలుగు జాతీయ పురస్కారం ప్రదానం




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఒంటికొండ చలపతి నాయుడుకి విశిష్ట గౌరవం లభించింది.స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు-2025ను పురస్కరించుకుని వివిధ విభాగాల్లో సేవలు అందించిన వారికి తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలకు ఎంపిక చేశారు.ఈ నేపథ్యంలో గణిత శాస్త్రంలో విద్యార్థులకు సులువైన పద్ధతిలో అత్యుత్తమ బోధన చేసినందుకు చలపతి నాయుడు సేవలను గుర్తించి జాతీయ పురస్కారాన్ని అందజేశారు.ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు తెలుగు వెలుగు సాహితి న్యూస్ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారాన్ని ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఒంటికొండ చలపతి నాయుడు మాట్లాడుతూ గణితశాస్త్రంలో బోధనకుగాను జాతీయ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉందన్నారు. ఒకవైపు పదవ తరగతి వరకు మరియు అదనంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు గణితశాస్త్రం బోధిస్తూ వారిని సన్మార్గంలో నడిపిస్తున్నామన్నారు. విద్యాబోధన సక్రమంగా చేసినప్పుడే విద్యార్థులను ఉత్తమ ఫలితాలవైపు నడిపించవచ్చునన్నారు.ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.భవిష్యత్తులో మరింత నూతనోత్సాహంతో విద్యాబోధన చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ పురస్కారం నాకు రావడానికి అన్నివిధాల సహకరించిన ఉపాధ్యాయులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# భారత ఏకాత్మత యాత్ర ప్రతినిధులకు అపూర్వ స్వాగతం




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఈశాన్య రాష్ట్రాల నుండి భారత ఏకాతాత్మక యాత్ర ప్రతినిధులకు రేణిగుంట రైల్వేస్టేషనులో ఆదివారం ఘనస్వాగతం పలికారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం భారత ఏకాత్మతా యాత్ర దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతుంది.ఈ యాత్రలో భాగంగా ఈశాన్య రాష్ట్రాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులునాలుగురోజులపాటుఆంధ్రప్రదేశ్ సంస్కృతి సం ప్ర దా యాలను,విద్యాసంస్థల మొదలైన అంశాల పరిశోధన అవగా హన కోసం ఉమ్మడి చిత్తూరు జిల్లాలలో భాగమైన తిరుపతికి సుమారుగా 26 ప్రతినిధులకుఆర్ఎస్ఎస్‌సహప్రాంతప్రచారక్‌జనార్ధన్ ప్రముఖ వ్యాపారవేత్త డాలర్స్ దివాకర్ రెడ్డి రేణిగుంట రైల్వే స్టేషన్లో ఘనంగా స్వాగతం పలికారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూఆంధ్రప్రదేశ్ తెలుగుగొప్పదనాన్ని,సంస్కృతి సంప్రదా యాలను విద్యా సంస్థల గురించి, తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి యొక్క ప్రాశస్త్యాన్ని గురించి వివరించారు.నాలుగురోజులుపాటుతిరిగే ఈకార్యక్రమంలో శ్రీహరికోట, శ్రీసిటీ, ఐఐఎస్ఈఆర్,ఐఐటీ,ఎస్.వి.యూనివర్సిటీ,నేషనల్ సాంస్క్రిట్ విద్యాపీఠం మొదలైన విద్యాసంస్థలు విద్యాసంస్థలలో ఉపాధ్యాయులు, ఆచార్యులు విద్యార్థులతోచర్చకార్యక్రమాలుజరుగుతాయనిఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్‌మార్గాని సోమశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి విభాగ ప్రముఖడాక్టర్‌మాలపాటి వెంకట రమణయ్య, రాష్ట్ర సంఘటన కార్యదర్శి సుమన్,విభాగ కార్యదర్శి పూజారి రాఘవేంద్ర,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సురేంద్ర, విద్యార్థి నేతలు స్థానిక విద్యార్థులు ఘనస్వాగతం పలికారు.

# ఘనంగా దండు మౌనిష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## - పెంచుపాడులో ఉచిత వైద్యశిబిరం - ప్రారంభించి మదనపల్లె వైకాపా ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని పెంచుపాడుకి చెందిన దండు ప్రదీప్ రెడ్డి కుమారుడు దండు మౌనిష్ రెడ్డి మొదటి పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా పెంచుపాడులో ప్రజలకు ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి వైకాపా నియోజకవర్గం ఇంఛార్జ్ ఇన్చార్జ నిస్సార్ అహ్మద్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను నిరాడంబరంగా జరుపుకొని పేదలకు సేవచేయాలనే దృక్పథం ప్రతిఒక్కరిలో రావాలని, అనవసర ఖర్చులు లేకుండా పేదలకు ఉచిత వైద్యం, అన్నదానం, దుస్తులు పంపిణీ,అనాథ చిన్నారులకు విద్య,గూడులేని పేదలకు సాయం చేయడం ద్వారా పలువురికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. చిన్నారి పుట్టినరోజు సందర్భంగా దండు ఫ్యామిలీ వైద్యశిబిరం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు.ఈ వైద్యశిబిరంలో ప్రముఖ డాక్టర్లచే ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం పుంగనూరు రోడ్డులోని కేఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు విందు భోజనం ఏర్పాటు చేశారు.అతిథులకు దండు కృష్ణారెడ్డి, దండు ప్రదీప్ రెడ్డి,శేఖర్ రెడ్డి,శ్రేయష్ రెడ్డి,సిద్ధార్థ రెడ్డి,శాంతమ్మ,కవిత తదితరులు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి మాజీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ. కరీముల్లా,మదనపల్లె రూరల్ వైకాపా కన్వీనర్



దండు కరుణాకర్ రెడ్డి,సర్పంచులు నాగరాజ రెడ్డి, మనోహర్,శరత్ రెడ్డి,మొహమ్మద్ యూనిస్, మజ్జిగ కేశవ,కొత్తపల్లి మహేష్ బాబు,చరణ్, మల్లికార్జున రెడ్డి పెద్దసంఖ్యలో స్థానిక ప్రజలు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# హార్సిలీహిల్స్‌లో మిట్స్ ఎన్.సి.సి విద్యార్థుల సాహస విన్యాసాలు

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అం గల్లు వద్దగల మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ అండ్ సైన్స్ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) ఎన్.సి.సి క్యాడెట్స్ స్థానిక హార్సిలీహిల్స్ నందు ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాలలోని ఎన్సిసి క్యాడెట్స్ ఉదయం హార్సిలీహిల్స్ పైకి చేరుకున్నట్లు ఎన్.సి.సి లెఫ్టినెంట్ ఎన్ నవీన్ కుమార్‌తెలిపారు.దేశరక్షణ కొరకై అత్యవసర సమయాలలో ప్రతి ఒక్కరిని కాపాడు టకు వీలుగా క్యాడెట్స్ ట్రైనీ అయి ఉండేందుకు ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారన్నారు. కళాశాల ఎన్సిసి క్యాడెట్స్ సుమారు 100 మంది ఎంతో ఆసక్తిగా ఈ కార్యక్రమం పాల్గొన్నారన్నారు. విద్యార్థులకు రోప్ హ్యాండ్లింగ్,హిల్ క్లిబింగ్ మొదలైన వాటిపై శిక్షణనుఅందజేశామనిఉదయం 7 గంటలకు ప్రారంభించి 11 గంటలకు చేరుకున్నట్లు ఆయనఅన్నారు. హిల్స్‌లో క్యాడెట్లకుసి సెరిటిఫికేట్,బి సర్టిఫికెట్లపై అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో హవల్దార్ నందన్ రామ్ హవల్దార్ మదన్35-ఆంధ్రబెటాలియన్ చిత్తూర్ పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్‌లో ఏపికి నిల్ బీహార్‌కు ఫుల్

## నిరసన దీక్షలో పాల్గొన్న తులసి రెడ్డి



**వేంపల్లి, మేజర్‌న్యూస్ :** మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కడప జిల్లాకు, రాయలసీమకు,రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి నిరసనగా ఆదివారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ,నల్ల జెండాలతో నిరసన దీక్ష చేశారు.ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసిరెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగినట్లే ఈ ఏడాదిలో కూడా కేంద్ర బడ్జెట్‌లో కడప జిల్లాకు, రాయల సీమకు, రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కేంద్రంలో మోడీ ప్రభుత్వ మనుగడ టిడిపి మీద ఆధారపడి వుంది కనుక ఈ సారి రాష్ట్రానికి తప్పక న్యాయం జరుగుతుందని అందరూ భావించారనీ కానీ అందుకు పూర్తి విరుద్ధంగా జరిగిందన్నారు. ప్రజల ఆశలు అడియాశలయ్యాయ్యని విభజన చట్టంలో 13వ షెడ్యూల్ ప్రకారం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరగాలని దీనికి కావలసిన భూమి, నీరు, విద్యుత్ శక్తి, రవాణా సౌకర్యాలు, ముడి పదార్థాలు అన్నీ కడప జిల్లాలో వున్నాయన్నారు. కానీ నిర్మాణానికి నోచుకోలేదనీ ఈసారి బడ్జెట్‌లో కూడా ప్రస్తావన లేదున్నారు.కడప - రాయచోటి - బెంగులూరు నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గం రాయలసీమ సమగ్రాభివృద్ధికి ఎంతో అవసరం అందువల్ల 2008- 2009 రైల్వే బడ్జెట్‌లో కడప లైన్ మంజూరైందనీ. కడప నుంచి పెండ్లిమర్రీ వరకు లైన్ పూర్తి అయిందనీ.మోడీ ప్రభుత్వం వచ్చాక పనులు పూర్తిగా నిలిచిపోయాయనీ.ఈ సారి బడ్జెట్‌లో నైనా ఈ లైన్‌కు నిధులు మంజూరు చేస్తారని ఈ ప్రాంత ప్రజలు భావించారన్నారునీ కానీ కేంద్ర బడ్జెట్లో దీని ప్రస్తావనే లేక పోవడం రాయలసీమ ప్రాంతం పై కపట ప్రేమ తేటతెల్లమవుతుందని విభజన చట్టం లో సెక్షన్ 46 ప్రకారం రాయలసీమ కు, ఉత్తరాంధ్రకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ఇవ్వాలనీ ఇవ్వకుండా ఈ సారి కేంద్రబడ్జెట్ లో దీని ప్రస్తావనే లేదనారు. కేంద్ర బడ్జెట్ బీడి బడ్జెట్ గా వుందనీ తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. బీ అంటే బీహార్, డి అంటే డిల్లీ. ఆంధ్రాకు నిల్ - బీహార్‌కు ఫుల్ అన్నట్లుందనీ నితీశ్‌కుమార్ హీరో చంద్రబాబు జీరో అన్నట్లుందని తులసి రెడ్డి ఎద్దేవా చేసారు. ఇందుకు నిరసనగా ఆదివారం వేంపల్లిలో కాంగ్రెస్ పార్టీ నిరసన దీక్ష చేపట్టినట్లు తులసి రెడ్డి అన్నారు. ఈ నిరసన దీక్ష లో కాంగ్రెస్ నాయకులు రామాంజనేయ రెడ్డి, ఉత్తన్న, బద్రి నాథ్,వెంకటేష్, మహబూబ్ బాషా,రవి,వినయ్,అయిచర్ రమణ, సాయి, శ్యాం, దిలీప్, కిరణ్, విజయ్, పాపయ్య,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# 28 యేండ్ల తర్వాత లింగాల పూర్వమిత్రుల ఆపూర్వ కలయిక

### లింగాల జిల్లా పరిషత్ హైస్కూలు1997 - 98 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### అకాల మరణానికి గురైన తోటిమిత్రుడు గురుప్రసాద్ కుటుంబానికి లక్షరూపాయలు ఆర్థికసాయం




లింగాల మేజర్‌న్యూస్: 1997- 98 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆపాఠశాల పూర్వఉపాధ్యాయులను అప్పటి విద్యార్థులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, పూలమాలలతో ఘన సన్మానం చేసి, గురు పూజోత్సవం నిర్వహించారు. అనంతరం తమ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి గురుప్రసాద్ అనారోగ్యంతో అకాలమరణం చెందడంతో, ఆకుటుంబానికి చెందిన ముగ్గురు ఆడపిల్లలకు మిత్రబృందం లక్షరూపాయలు ఆర్థిక సహాయం అందించారు. తమతో పాటు చదువుకొని మరణించిన విద్యార్థులు, దివంగత ఉపాధ్యాయుల పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా పూర్వవిద్యార్థులు తాము చదివిన పాఠశాలకు తమ వంతు సాయంగా వాటర్ ప్యూరిఫైయర్‌ను వితరణగా ప్రకటించారు. తాను ఉపాధ్యాయునిగా పనిచేసిన లింగాల హైస్కూల్ రిటైర్డ్ పిఈటి పెండ్యాల కృష్ణమూర్తికి బీరువాను బహుమతిగా అందజేశారు. అనంతరం సుదీర్ఘకాలం తర్వాత కలుసుకున్న పూర్వవిద్యార్థులు అప్పటి కాలమాన పరిస్థితుల ను, మధురజ్ఞాపకాలను, తీపిగుర్తులను ఉపాధ్యాయులతో గడిపిన రోజులను, స్నేహస్మృతులను గుర్తు చేసుకుంటూ, ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం విందుకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురుసత్కారం అందుకున్న వారిలో విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, రామసుబ్బారెడ్డి, లక్ష్మీకాంతమ్మ, ఉపాధ్యాయులు భారతి, పురుషోత్తమరెడ్డి దంపతులు, బాబయ్య దంపతులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో 1997- 98 ఎస్ఎస్సి బ్యాచ్ లింగాల జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు-వెయ్యి గొంతులు కార్యక్రమానికి సిద్ధం కండి : ఎంఈఎఫ్




పోరుమామిళ్ల మేజర్ న్యూస్: పోరుమామిళ్లలో ఆదివారం ఎంఈఎఫ్, ఎంఆర్పిఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి సన్నాహక ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఓఎల్ఎఫ్ పాఠశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. డప్పుల మోతతో మాదిగల ఐక్యతను చాటి చెప్పాలని, హైదరాబాదులో జరగనున్న కార్యక్రమానికి అందరూ సిద్ధం కావాలని సూచించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో మానవహారంగా ఏర్పడి మాదిగల కళ అయిన డప్పు వాయిద్యాలను ప్రదర్శించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, నిర్వహించిన కార్యక్రమంలో మాదిగ ఉద్యోగులు,నాయకులు మాట్లాడారు. హైదరాబాదులో ఫిబ్రవరి 7న జరగనున్న లక్ష డప్పులు- వెయ్యి గొంతులు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఎఫ్ బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రబల్లె ఓబయ్య అన్నారు. సుప్రీంకోర్టులో వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పును అనుసరిస్తూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు వెంటనే వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన లక్ష డబ్బులు వేయి గొంతుల కార్యక్రమంలో పాల్గొని నినందించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎంబడి ఈశ్వర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు సామాజిక అంశాలపై ఏడుగురు సభ్యుల ధర్మాసనంలో ఆరుగురు సభ్యులు వర్గీకరణ కనుకూలంగా తీర్పునివ్వడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. కార్యక్రమంలో ఉద్యోగుల సమాఖ్య జాతీయ కమిటీ సభ్యులు గోపులాపురం శోభన్ కుమార్ మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అనంతరం సాధించుకున్న వర్గీకరణ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా నాయకులు దేవానందం, జిల్లా ఉపాధ్యక్షులు రాజా, ఎం ఈ ఎఫ్ నాయకులు రవీంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు బాలజోజి, ఎంఈఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ఒబయ్య , ఉపాధ్యక్షులు కమలాపురం ప్రసాద్,, ఎంఈఎఫ్ నాయకులు తిరివీధి జయరాములు, గురయ్యా, ఎం ఈ ఎఫ్, ఎంఆర్పిఎస్ నాయకులు, కాశినాయన, బికోదూరు, కలసపాడు, పోరుమామిళ్ల మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిటిమిటి చింతల గ్రామ ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం

### భూములు ఇల్లు కోల్పోయిన వారికి తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:మండలం చిటిమిటి చింతల గ్రామంలోని ప్రజల యొక్క భూములు ఇల్లు కోల్పోయిన వారికి తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు.శనివారం నాడు చిటిమిటి చింతల గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బళ్లారి నుండి గుంతకల్లు వరకు ఏర్పాటు చేసినటువంటి నేషనల్ హైవే పనుల్లో భాగంగా చిటిమిటి చింతల గ్రామ ప్రజల యొక్క భూములు ఇళ్ల స్థలాలు సర్వం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని తక్షణమే ప్రభుత్వం వారికి నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే పనులు చేపట్టాలని ఆయన అధికారం యంత్రంగానే కోరారు గతంలో బ్రాహ్మణి స్టిల్ ప్లాంట్ కు భూములు ఇచ్చి న కూడా వారికి ఉద్యోగాలు కల్పించడంలో బ్రహ్మిని యాజమాన్యం పూర్తిగా విఫలం అయిందని. భూములు కూడా కారు చౌకగా బ్రహ్మణి యాజమాన్యం దక్కించుకుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఎవరైతే భూమి సాగు చేసుకుంటున్నారు.వారికి ప్రభుత్వం పట్టాలి ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి చంద్రశేఖర్ బాదుల్లా సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ చేనేత సమైక్య జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ సిపిఐ మండల నాయకులు కృష్ణ, రంగనాయకులు,శ్రీనివాసులు,బాలాజీ నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం క్రాస్ రోడ్డు లోని రెడ్డి మెడికల్ స్టోర్ వద్ద ఆదివారం ఎస్బిఐ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ప్రత్యేక కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ కంటి వైద్య శిబిరానికి విశేష ఆదరణ లభించింది మండలంలోని పలు గ్రామాలలో నుంచి ప్రజలు సుమారు 150 మంది పాల్గొని కంటి చూపు లోపాలపై వైద్య పరీక్షలు చేయించుకు న్నారు కంటి వైద్య నిపుణులు డాక్టర్ శివకృష్ణ పుష్పగిరి ఆసుపత్రి సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వ హించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ప్రతి నెల మొదటి ఆదివారం రెడ్డి మెడికల్ స్టోర్ వద్ద ప్రత్యేక కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని రెడ్డి మెడికల్ స్టోర్ నిర్వాహకులు పల్లెం శ్రీనివాసుల రెడ్డి తెలిపారు.

# కేంద్ర లో కడప ఉక్కుకు నిధులు కేటాయించకపోవడం అన్యాయం : డివైఎఫ్ఐ




జమ్మలమడుగు, మేజర్ న్యూస్: ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కడప ఉక్కుకు నిధులు కేటాయించకపోవడంతో కడప ఉక్కుపై కేంద్రానికి వున్న చిత్తశుద్ధి అర్థం అవుతుందని జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ తెలిపారు. జమ్మలమడుగులో స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు విభజన హామీలలో హామీ అయిన కడప ఉక్కు గడిచిన ఇన్ని సంవత్సరాలలో బడ్జెట్ లలో నిధులు కేటాయించలేదని కనీసం ఈ సారి అయినా కేంద్ర బడ్జెట్ లో కడప ఉక్కు కు నిధులు ఇస్తారేమో నని రాష్ట్ర ప్రజానీకం,అలాగే రాయలసీమ,కడప జిల్లా ప్రజానీకం ఆశగా ఎదురుచూసే వారికి కేంద్రం మరోమారు మొండిచేయి చూపించింది అన్నారు.రాయలసీమ ప్రాంతానికి సంజీవని అయిన కడప ఉక్కు పై కేంద్రం వివక్షత చూపడం దారుణం అన్నారు.ఇటు రాష్ట్రంలోని అధికార,ప్రతిపక్ష పార్టీల ఎంపీలు సైతం కడప ఉక్కు కు అన్యాయం జరుగుతూ వుంటే మాట్లాడకపోవడం దారుణంగా వుంది అన్నారు.ఇక్కడి ప్రాంత నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక వలసలు పోతున్నరని అన్నారు.కేవలం కడప ఉక్కు ఒక ఎన్నికల స్టంట్ లాగా మిగిలిపోతుందని ఎన్నికలు వచ్చినప్పుడే కడప ఉక్కు గురించి మాట్లాడుతారు కానీ తర్వాత మరిచిపోతారు అనడానికి ఇదే నిదర్శనం అన్నారు.రాష్ట్ర ఎంపీ లకు అధికార, ప్రతిపక్షాల పార్టీలకు చిత్తశుద్ధి వుంటే పార్లమెంటు సమావేశాలలో కడప ఉక్కు కు నిధులు రాబట్టాలని అన్నారు. సమావేశంలో నాయకులు సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్త పార్థివదేహానికి నివాళులర్పించిన మండల అధ్యక్షుడు బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి



చక్రాయపేట, మేజర్ న్యూస్: చక్రాయపేట మండలం బురుజుపల్లె గ్రామానికి చెందిన వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త సయ్యద్ లాలు అనారోగ్యంతో మృతి చెందారు. మరణవార్త తెలుసుకున్న వైసిపి మండల అధ్యక్షుడు బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆయన భౌతికకాయం వద్ద పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరులా ప్రార్ధనలు చేశారు.లాలు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎంపీటీసీ మస్తాన్, కృష్ణారెడ్డి, డాక్టర్ రామ్మోహన్, మూలి చెన్నారెడ్డి, పట్టం ప్రతాప్ పలువురు సంతాపం తెలిపారు.

# న్యాయ పరిజ్ఞానంతోనే హక్కులను రక్షించుకోగలం

### న్యాయవిద్యార్థుల సమావేశంలో భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సి.సుబ్రహ్మణ్యం



కడప సిటీ, మేజర్‌న్యూస్ : ప్రతి వ్యక్తికి న్యాయ పరిజ్ఞానం ఉన్నప్పుడే వారి హక్కులను రక్షించుకోవడానికి అవకాశం ఉంటుందని భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సి. సుబ్రహ్మణ్యం కడప అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్ అన్నారు. కడప సిటీలోని బసవతారకం న్యాయ కళాశాలలో రాజ్యాంగం చట్టాలపై చైతన్య సదస్సు అనే కార్యక్రమాన్ని భారత న్యాయవాదుల సంఘం కడప, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి కమిటీ బసవతారకం న్యాయ కళాశాల విద్యార్థులతో సమావేశం శనివారం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనేది దేశాన్ని నడిపించే ఒక సుప్రీం లా అని, మనదేశంలోని వేల సంఖ్యలో కులాలు పదుల సంఖ్యలో మతాలకు రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథం అని దానిని కాపాడాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉంటుందని వాచ్ డాగ్స్ లాగా మన రాజ్యాంగాన్ని ప్రజలందరి రక్షణ కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉందని వారు అన్నారు. బావి భారత న్యాయవాదులైన న్యాయ విద్యార్థులకు న్యాయ పరిజ్ఞానం నైపుణ్యం ఎంచుకున్నప్పుడే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని దేశ ప్రజలందరి హక్కులను రక్షించడానికి వీలవుతుందని వారన్నారు. న్యాయ కళాశాల ప్రిన్సిపల్ షేక్ జహురుద్దీన్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో భాగమైన న్యాయవాదులకు ఒక పవిత్రమైన బాధ్యతను మన రాజ్యాంగం అప్పచెప్పిందని న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని నిలబెట్టే బాధ్యతను న్యాయ విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థి పై ఉందని అలాంటి బాధ్యతను మరిచిపోతే భారత రాజ్యాంగ లక్ష్యాలను కాపాడలేమని అన్నారు. ఐఏఎల్ కడప జిల్లా కమిటీ నాయకుడు వి.రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు చేసే చట్టాలను సైతం రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నట్లయితే సుప్రీంకోర్టు తిరస్కరించే అవకాశం ఉందని రాజ్యాంగాన్ని అంతా పకడ్బందీగా రాయడం అంబేద్కర్ కె సాధ్యమైందని ఆయన అన్నారు. ఐఏఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రెడ్డయ్య, డి. నాగ ముని మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా చేసే చట్టాలను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లి వాటిని రద్దు చేయడానికి భారత న్యాయవాదుల సంఘం 1983 నుండి తీవ్రంగా కృషి చేస్తున్నదని జస్టిస్ కృష్ణయ్య ముందుచూపుతో స్థాపించిన ఐ ఏ ఎల్ ను మరింతగా బలోపేతం చేసి ఈ దేశాన్ని సెక్యులర్ దేశంగా నిలబెట్టుకోవడానికి న్యాయవ్యవస్థలో భాగమైన న్యాయవాదులకు మరింత బాధ్యత ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది షేక్ మన్సూర్ బసవతారకం 200 మంది న్యాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అసాధారణ బడ్జెట్ పై కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

### జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు సుష్మ



వేంపల్లె, మేజర్‌న్యూస్: 2025-26 ఆర్థిక సంవత్సరానికి పార్లమెం టో లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, మధ్య తర గతి వారికి భారీగా లాభం చేకూర్చేలా ఉందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పెదబల్లి సుష్మా పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ మధ్య తరగతి ఉద్యోగులకు రూ. 12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడంతో పాటు సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని కల్పించడం జరిగిందని చెప్పారు. అసంఘటిత రంగం వాళ్ళకి నెల జీతం లేని వాళ్ళకి వారికి కూడా భరోసా కల్పిస్తూ ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ బడ్జెట్ కేటాయింపులను పరిశీలిస్తే గ్రామీణ ప్రాంత వాసులకు నైపుణ్యం కల్పించి వారు ఉన్నచోటనే ఉపాధి అవకాశాలు కల్పించి వలసలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా కూడా దేశాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు మోదీ ప్రభుత్వం దేశాభివృద్ధికి ఉపయోగపడేలా ఈ వార్షిక బడ్జెటును ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు, విశాఖ స్టీల్ ప్లాంట్ కు, జీరో బడ్జెట్ వ్యవసాయానికి ఈ బడ్జెట్లో కేటాయింపు జరగడం శుభ పరిణామం అన్నారు. రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఈ కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది అనేదానికి ఈ కేటాయింపులే నిదర్శనం అన్నారు.

## బాలోత్సవం పోటీల్లో బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ



వేంపల్లె, మేజర్‌న్యూస్: కడప నగరంలో నిర్వహించిన బాలోత్సవ పోటీల్లో బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు డ్రాయింగ్ మాస్టర్ సురేష్ కుమార్ తెలిపారు. బాలోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన చిత్ర లేఖనం, కోలాటం, మట్టి బొమ్మలు తయారి పోటీల్లో ధనుంజయ, ఫజిల్, హమీద్, రామ చరణ్, భువనేశ్వర్, శ్రీఆంజనేయ, విజయ సింహ, మల్లికార్జున విద్యార్థులు ప్రతిభ చూపడంతో సర్టిఫికెట్లతో పాటు బహుమతులు అందుకున్నట్లు చెప్పారు. ప్రతిభ చూపిన వల్ల హెచ్ఎం శివ మునెమ్మ, ఉపాధ్యాయులు లత, మస్తాన్ వలి, ప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు.

## ముగిసిన భాగవత సప్తహ పఠనం



లింగాల, మేజర్ న్యూస్ : పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం తాటి రెడ్డి పల్లి గ్రామంలో కోదండ రామస్వామి ఆలయంలో గత నెల 27 వ తేదీ భాగవత సప్తహ పఠనం ఏడు రోజులపాటు నిర్వహించగా ఆదివారం నేటితో ముగింపు కార్యక్రమం నిర్వహించడం భాగవత పండితులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడు రోజులపాటు నిర్వహించగా గ్రామస్తులు భాగవత పండితులకు అల్పాహారం భోజన సదుపాయాలను ఏర్పాటుచేసి చేయడం జరిగిందని భాగవత పఠనం ముగింపు కార్యక్రమం రోజు భాగవత పండితులకు ఘనంగా సన్మానించారు. వాటిలో భాగంగా గత నెలలో విజయవాడలో జరిగిన హైందవ శంఖారావం సభ విశేషాలతో కూడిన నగర మాసపత్రికలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామకంబిరెడ్డి కార్యవర్గ సభ్యులు మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌కు మరమ్మత్తులు చేయండి

### అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలం తిరువెంగళపురం గ్రామంలో దాదాపు 5 లక్షల రూపాయలు ఖర్చు చేసి రెండు గ్రామాలకు మంచినీటి కొరకు మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారని, ఈ వాటర్ ప్లాంట్ చెడిపోయి దాదాపు సంవత్సరం అవుతున్ననూ అధికారుల దృష్టికి ఎన్నోసార్లు తీసుకువెళ్లినను ఏమాత్రం పట్టించుకోవడంలేదని అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల ప్రసాదరావు పేర్కొన్నారు. గతంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లినను ఫలితం శూన్యమ న్నారు. గతంలో ఈ గ్రామంలో పూర్తిగా ఉప్పునీరు ఉండడంతో ప్రజలకు అనేక రకాల జబ్బులు వచ్చి ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా అధికారులు గు ర్తించి మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంచి నీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు పరిశీ లించి వాటర్ ప్లాంట్‌కు మరమ్మత్తులు చేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు.

## 20 మద్యం బాటిళ్లు స్వాధీనం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: వెల్లాల గ్రా మానికి చెందిన మేకల శాం తయ్య వద్దనుండి ఆదివారం 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు రాజుపాళెం ఎస్ఐ కె.వెంకటరమణ తెలిపారు అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా శాంతయ్య వద్ద నుండి మద్యంబాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు మద్యం బాటిళ్లనుసీజ్ చేసికేసునమోదు చేశామన్నారు.

## ఎర్రచందనం దుంగలు స్వాధీనం



మైదుకూరు, మేజర్‌న్యూస్ : జిల్లా అటవీశాఖాధికారి వినీత్‌కుమార్, సబ్‌డివిజనల్ అటవీ అధికారి ఎన్.వి. దివాకర్ ఆదేశాల మేరకు వనిపెంట రేంజ్ పరిధిలోని నల్లమల్ల రిజర్వు అడవిలోనికి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించారని సమాచారం మేరకు వనిపెంట అటవీక్షేత్రాధి జె. ప్రణీత్ రావు ఉత్తర్వుల మేరకు వనిపెంట రేంజ్ సిబ్బంది అడవిలో కూంబింగ్ నిర్వహిస్తుండగా కొంత మంది దుండగులు ఎర్రచందనం చెట్లను నరికి, దుంగలుగా మార్చి వాటిని రవాణా చేయుటకు సిద్ధం చేస్తూ కనిపించారన్నారు. వారిలో ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారని వీరు ముగ్గురూ నీలాపురం గ్రామానికి చెందినవారుగా గుర్తించారు. వీరి నుండి ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని రేంజర్ తెలిపారు. ఎవరైనా ఇటువంటి అటవీ నేరాలకు పాల్పడే వారికి సహకరించినా అటవీ చట్టాల ప్రకారం కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. ఈ కూంబింగ్ ఆపరేషన్‌లో డిఆర్వో అన్వర్ హుస్సేన్, బీట్ అధికారులు సుచరిత, ఈశ్వరమ్మ, సురేంద్ర, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి : ఎస్పీ అశోక్ కుమార్

## పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ





చెన్నూరు, మేజర్‌న్యూస్ : పెండింగ్ కేసులను త్వరగా విచారించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ పోలీసులకు సూచించారు. చెన్నూరు అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ పరిసరాలు పరిశీలించి స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రికార్డులు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు.సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. పనితీరు మెరుగు పరుచుకోవాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి క్షుణ్ణంగా విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని సీఐని ఆదేశించారు.స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు.సిబ్బందికి వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.జాతీయ రహదారి పై ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నేరాలు జరగకుండా పగలు,రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని సీఐ పురుషోత్తం రాజుకు సూచించారు.అలాగే పాత నేరస్థులు,సస్పెక్ట్‌ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆదేశించారు.మట్కా,క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ వెంట ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి,సీఐ పురుషోత్తం రాజు ఉన్నారు.

# అనంతపురం గంగమ్మ తల్లిని దర్శించుకున్న వేల మంది భక్తులు

## జాతర నాటికి భక్తులకు అన్ని వసతులను కల్పిస్తాం- దేవాలయం ఆవరణంలో అలాల్ నిషేధం :ఈఓ కె.శ్రీనివాసులు



లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లి మండలం అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ దేవాలయానికి ఆదివారం నాడు వేల మంది భక్తులు గంగమ్మను దర్శించుకుని మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో అమ్మవారికి మొక్కులు, కానుకలు చెల్లించారు గంగమ్మకు ప్రసాదం, పసుపు కుంకుమ, నైవేద్యాలు సమర్పించారు. స్నేహితులను బంధువులను పిలుచుకొని అక్కడే అమ్మవారికి బోనాలు పట్టి అందరూ అమ్మవారి ఆవరణంలో భోజనాలు చేశారు. ప్రతి ఆదివారం ఒక చిన్న జాతరల జరుగుతూ ఉంటుంది. ఆలయ ఈఓ కే.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ దఫా జరిగే జాతరకు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలియజేశాడు ముఖ్యంగా ప్రతి సంవత్సరం స్త్రీలు మరుగుదొడ్ల సమస్య ఎదుర్కొంటున్నారని ముందు ఉన్నటువంటి మరుగుదొడ్లకు అదనంగా ఈసారి మళ్లీ ఒక ఏడు మరుగుదొడ్లను నిర్మించామని దేవలానికి వెనక, ముందు వున్నాయి వాటిని భక్తులు ఉపయోగించుకోవాలని కోరారు. జాతర జరిగే ప్రదేశంలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్నామని, గుంతలను జెసిపిల సహాయంతో పూడుస్తున్నామన్నారు. ఈసారి జరిగే జాతరకు విఐపి పాసుల విషయంలో కూడా అందరితో చర్చించి ఒక నిర్ణయానికి వస్తామని తెలియజేశాడు ఇప్పటికే విద్యుత్తు మూడువైర్లలోను నిరంతరంగ సరఫరా జరుగుతోందని గుడిలో లైట్లు గాని, ఫ్యాన్లు గాని అలాగే రంగులు వేయిస్తున్నామని అన్నాడు గుడిలో కానీ ఆవరణంలో కానీ ఎలాంటి సమస్యలు ఉన్న మాదృష్టికి తీసుకురావాలని ఆయన భక్తులను కోరారు. ఆలయంలో అలాల్ పద్ధతిని నిషేధించి జట్కా పద్ధతిని అవలంబిస్తున్నారని తెలియజేశారు.రాయలసీమలోనే ఘనంగా జరిగే గంగమ్మ జాతర మార్చి1,2 తేదీలలో జరిగే గంగమ్మ జాతరకు నలుదిక్కుల నుండి గంగమ్మ భక్తుల హాజరై వారి ముక్కులు తీర్చుకొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వివో.కే.శ్రీనివాసులు, ఆలయ పూజారి, చెల్లు గంగరాజు యాదవ్, గురుస్వామి వెంకటేశ్వర్లు, యనమల విశ్వనాథ్, ఆదిమూలం రామచంద్ర, ఆదిమూలం రెడ్డి శేఖర్, రౌతు శివశంకర్, గంటా వెంకటకృష్ణ, అఖిల్, గంగమ్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళను హత్య చేసిన గుర్తుతెలియని దుండగులు

**బంగారు నగలతో పరారైన దుండగులు**

**సంఘటన స్థలాన్ని చేరుకుని పరిశీలించిన సీ.ఐ,ఎస్.ఐ లు**

**కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.**



వేముల మేజర్‌న్యూస్: వేముల మండలంలో ఆదివారం మధ్యాహ్నం అత్యంత కిరాతకంగా గుర్తుతెలియని దుండగులు బండరాళ్లతో దాడిచేసి మహిళను హత్య చేసిన ఘటన వేముల మండల పరిధిలోని స్థానిక కేకే కొట్టాల గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. మృతురాలు భర్త సుబ్బారాయుడు తెలిపిన సమాచార మేరకు వివరాలు ఇలా ఉన్నాయి..కేకే కొట్టాల గ్రామానికి చెందిన వారమని తన భార్య అయినటువంటి సింగంశెట్టి పద్మావతి(53) ఆదివారం ఉదయం గేదెలను మేపుకొనుట కొరకు సమీపంలోకి కొండలోకి వెళ్లిందని మధ్యాహ్నం సమయంలో ఎవరో దొంగ ఆ కొండ సమీపంలోని తోటలో మోటార్ స్టాటర్ దొంగతనానికి వచ్చాడని,ఆ దొంగను అదే ప్రాంతంలో మరో మహిళ చూసి గట్టిగా కేకలు వేయడంతో ఆ దొంగ కొండ ప్రాంతంలోకి వెళ్లాడని గ్రామంలో అనుకుంటుండగా నా భార్య కూడా గేదెల మీద ఎప్పుడు ఎందుకు కొండల్లోకి వెళ్లిందని ఆమె మెడలో గొలుసు కమ్మలు ఉన్నాయని ఎక్కడ దొంగ దాడి చేసి తీసుకెళ్తాడో అని భయపడి అదే కొండ ప్రాంతంలోకి వెళ్లి గాలించగా కొండ కింద ప్రాంతంలో తీవ్ర గాయాలతో చనిపోయి ఉందని తెలిపారు. అయితే మృతురాలి మెడపై తలపై గాయాలు ఉండడం చూసి పరిశీలించగా మెడలోని గొలుసు కమ్మలు ఉంగరం లేవని ఎవరో పద్మావతి పై దాడి చేసి ఆమె ఒంటి మీద ఉన్న నగలను తీసుకుపోయినట్టు అనుమాన వ్యక్తం చేశారు.అయితే విషయం తెలుసుకున్న సీఐ ఉలసయ్య,ఎస్ఐ పి.ప్రవీణ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతురాలను పరిశీలించారు.అనంతరం క్లూస్ టీం మరియు డాగ్ స్కాడ్ తో తనిఖీలు చేపట్టి సంఘటనా స్థలం నుంచి పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.అయితే పద్మావతిని చంపి ఆమె నగలు తీసుకెళ్లడంపై కొట్టాల గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.అనంతరం పోలీసులకు మృతురాలి కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి పలుకోణాలలో దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ వేదమాత గాయత్రీ దేవి విగ్రహ ప్రతిష్ట



వల్లూరు, మేజర్‌న్యూస్ : వల్లూరు గ్రామం నందు వేదమూర్తి తపోనిష్ట పండిత శ్రీరామా శర్మ ఆచార్య వందనీయ మాత భగవతి దేవి శర్మ, శాంతి కుంజ్ హరిద్వార్ వారి ఆశీర్వాదము, సూక్ష్మమార్గ దర్శనం, పూజ్యులు తపోనిష్ట ప్రేమానంద స్వామి ఆశీస్సులతో వల్లూరు గ్రామంలోని గాయత్రి ఆశ్రమంలో నూతనంగా నిర్మించిన మందిరమునందు సోమవారం నాడు ఘనంగా గాయత్రీ దేవి విగ్రహ ప్రతిష్ట నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారము ఉదయము 8 గంటల నుండి గణపతి పూజ, ప్రతిష్ట సంకల్పము, ప్రధాన కలశ స్థాపన, సర్వతోభద్ర వేదిక పూజ, పంచవేది పూజ, పంచభూసంస్కరము, కుష కుండిక, నవగ్రహ మండపారాధన, గణపతి హెూమము, నవగ్రహ హెూమము ఘనంగా నిర్వహించారు. తదుపరి సాయంకాలం 4 గంటలకు కలశపూజ మరియు జలకలశ యాత్ర వల్లూరు గ్రామ వీధుల నందు మంగళ వాయిద్యాల మధ్య, కోలాటాల సంబరాలతో ఊరేగింపుగా ఊరేగించుకుంటూ భక్తులంతా కలిసి విగ్రహ ప్రతిష్ట ప్రాంగణము వరకు చేరుకున్నారు. సాయంకాలం 6 గంటలకు యజ్ఞ ప్రాంగణంలో దీప యజ్ఞము నిర్వహించారు. నేడు ఉదయం 6 గంటల నుండి మొదలుకొని అమ్మవారి విగ్రహం నాకు దశవిధ స్నానము, ప్రాణ ఆవాహన, ప్రాణ ప్రతిష్టాప కన్యాసము, నిర్వహించబడును అన్నారు. తదుపరి 24 కుండీల గాయత్రి మహా యజ్ఞము రమామని కుమారి శివచందనాల ఆధ్వర్యంలో నిర్వహించబడును. 11:30 నిమిషాలకు మహా పూర్ణాహుతి, గాయత్రీ దేవి విగ్రహ ప్రాణ ప్రతిష్ట, 24 లక్షల గాయత్రీ మంత్రలేఖన స్తూప ఆవిష్కరణ, మొదట ఒక కార్యక్రమాలు నిర్వహించబడును అన్నారు. కార్యక్రమం అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదం నిర్వహించబడును. ఈ కార్యక్రమం భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు ప్రాత్రులు కాగలరని వినవి. ఈ కార్యక్రమంలో శ్రీ వేదమాత గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, పాల రెడ్డమ్మ, కొండారెడ్డి దంపతులు, మొదలగు వారు పాల్గొన్నారు..

# గడప లోపలే కులం గడప దాటితే హిందువులం అనే నినాదాన్ని చాటాలి

## హిందూ ధర్మ పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మ



మైదుకూరు, మేజర్‌న్యూస్ : గడప లోపలే కులం గడప దాటితే హిందువులం అనే హిందూ ధర్మ పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మ యోగానంద కృష్ణమాచార్యులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన దువ్వూరులో విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర సామాజిక సమరతాయాత్ర దువ్వూరుకు ప్రవేశించింది. ఈ సందర్భంగా గ్రామమున నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు కదలాలని సామాజిక సమరసతకు పాల్పడిన అనేక మంది మహనీయులలో మన ప్రాంతంలో జన్మించిన బాబూ జగ్జీవన్ రామ్, సర్దార్ నాగప్ప దామోదరం సంజీవయ్య లాంటి వారి కృషి ఎనలేనిది. అలాగే తన కీర్తనల ద్వారా సామాజిక సమరసతను చాటి చెప్పిన అన్నమయ్య, విశ్వమం తటికీ కాలజ్ఞానాన్ని అందించిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర కో స్వామి వార్లు నడయాడిన పుణ్యభూమి మనదని పేర్కొన్నారు. గడప లోపలే ల్ కులం గడప దాటితే హిందువులం" అనే సమరస భావాన్ని దేశమంతా విస్తరింపచేసే క్రమంలో భాగంగా విశ్వ హిందూ పరిషత్ అఖిల భారత యోజన తో జరుగుతున్న "సామాజిక సమరసత యాత్ర" యొక్క ఉద్దేశ్యాన్ని మనమందరం అర్థం చేసుకొని మన నిత్య జీవితంలో సమరసత వెల్లి విరిసేలా, అనాదిగా వస్తున్న కుల వివక్షను రూపుమాపి సశక్త హిందూ సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. సామాజిక సమరసత దిశగా విశ్వ హిందూ పరిషత్ ఎంతో ప్రయత్నం చేస్తున్నది. కొంతమేర విజయం కూడా సాధించగలిగినది. ఆ అనుభవాలను, విజయాలను సమాజానికి తెలియజేస్తూ మరికొందరిని సమరస జీవన విధానం వైపు నడిపే ఈ యాత్రలో భాగస్వాములై మనమందరం వ్యక్తిగత సామాజిక జీవితాలను సామాజిక సమరసత సాధన దిశగా సాగుదాంఅని తెలిపారు. ఈ కార్యక్రమంలోశ్రీశ్రీశ్రీ అభినవ శంకరానంద, చాగలమర్రి ఆశ్రమం, లక్ష్మీపతి స్వామీజీ బం డన్న ఆశ్రమం, శ్రీనివాస్ రెడ్డి గారు విశ్వ హిందూ పరిషత్ ప్రాంత సంఘటన మంత్రి, చింతపర్తి మహేష్ ప్రాంత సామాజిక సమరసత ప్రముఖ్, బిజెపి మాచనూరు సుబ్బరాయుడు, రెడ్డి కుమార్ జిల్లా సామాజిక సమరసత ప్రముఖ్,సుధాకర్ జిల్లా సహా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరులో జరుగుతున్న ఏఐటీయూసీ జిల్లా మహాసభలను విజయవంతం చేద్దాం



**రాజంపేట మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 16-17వ తేదీలలో రైల్వే కోడూరులో జరుగుతున్న ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ)జిల్లామహాసభలను విజయవంతం చేద్దామని, చిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ రాజంపేట నియోజకవర్గ అధ్యక్షులు కార్యదర్శులు గాలి చంద్ర , సికిందర్ అధ్యక్షులు వెంకటయ్య డిమాండ చేశారు.జిల్లా మహాసభలను విజయ వంతం చేయాలని కోరుతూ ఆదివారం రాజంపేట ఆర్అండ్‌బి బంగ్లా వద్ద మహసభల కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో భవణ నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏడు నెలలు దాటినా నేటికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలీ కార్మికులకు పెంచిన కూలి రేట్లు తక్షణమే అమలు చేయాలని,అరియర్స్ ఇవ్వాలని కోరారు.అర్హులైన కార్మికులం దరికీ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు,పట్టణ,నగర ప్రాంతాల్లో రెండు సెంట్లు భూమి ఇంటి స్థలాలు కోసం ఇవ్వాలని డిమాండ్ చేశారు.బజారు హమాలీ,ఆటో, ట్రాన్స్ పోర్ట్ వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా నియోజకవర్గ ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, జమాల్, పరమయ్యగారి సుబ్రహ్మణ్యం ,మహమ్మద్ హుస్సేన్ సహాయ కార్యదర్శి రమణ. ఈ రమణ,భవణ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పి జయరాం. ఖాసిం. సుబ్రమణ్యం, కట్లమాన. రంగస్వామి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** శనివారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి సభలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మాధవ జిల్లాలోని విద్యార్థుల సమస్యలపైన నిరసన తెలిపితే,పాలక ప్రభుత్వం

# తూటాలు,లాఠీలతో ఉద్యమాలను ఆపలేరు

– సిపిఐ నాయకుల ఆగ్రహం హెచ్చరిక

పోలీసులు చేత అణచివేత ధోరణికి పాల్పడడం అనేది చాలా హేయమైన చర్యఅని సిపిఐ తంబళ్ళపల్లె నియోజకవర్గపు కార్యదర్శి యస్. మనోహర్ రెడ్డి,ఏఐటియూసీ మండల కార్యదర్శి జి.రఘునాథలు ఖండించారు.ఆదివారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుత కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్నా ఎన్నికల సమయంలో రాష్ట్ర విద్యార్థు లకిచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల నిరసన తెలుపవలసిన అవసరం ఉన్నదని,ప్రజాప్రతినిధులు అన్నమయ్య జిల్లాలోని సమస్యలను పట్టించుకో కుండా నిర్లక్ష్యం చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతార న్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవను పోలీస్ స్టేషన్లో నిర్భందిం చడం,కొట్టడం చాలా దుర్మార్గమైన చర్యఅని,గత వైసీపీ ప్రభుత్వం లో కూడా ప్రజా సమస్యలపై మేము సిపిఐగా పోరాటం చేసామని,ఇప్పుడు కూడా అదే చేస్తున్నా మన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు అయినప్పుడు మేము పోరాటం చేశామని,ఇప్పుడు కూడా అదే చేస్తున్నామని,వెంటనే ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవను,నాయకుల్నివెంటనేవిడుదల చేయాలని, తల్లికి వందనం,ఫీజురీయంబర్స్ మెంట్,స్కాలరషిప్స్ తదితర పథకాలకు మొత్తాన్ని చెల్లించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలనిడిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలోసిపిఐ నాయకులు,యస్.తంబయ్య శెట్టి,ఎం. అష్రఫ్‌అల్లీ, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అడ్డుకోలేరు

– సిపిఐ,ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల అరెస్ట్

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గం,ములకలచెరువు మండలంలో ఏఐఎస్ఎఫ్ నాయకులపై పోలీసుల చేసిన దాడులపై ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువు మండలం,భారత కమ్యూనిస్టు పార్టీ సమితి మండలం కార్యదర్శి అంజనప్ప,సిపిఐ తంబళ్లపల్లి నియోజకవర్గం రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జునలు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు అంజనప్ప మాట్లాడుతూ న్యాయమైన కోరికలు అడిగినందుకు పోలీసులు అడ్డుపెట్టుకొని ఉద్యమాలను ఆపాలని చూస్తే ప్రజలు ఊరికే ఉండరని, ప్రజలకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,కానీ దుర్మార్గపు చర్యలతో అక్రమ అరెస్టులు దౌర్జన్యాలు చేయడం సరికాదన్నారు.సకాలంలో ప్రజల సమస్యలు పరిష్కరించి న్యాయమైన కోరికలు తీర్చాలని పోలీసులతో విద్యార్థులను అక్రమ అరెస్టు చేయించి చదువుకున్న విద్యార్థులను ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు.శనివారం రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో సమస్యల పరిష్కారానికి ప్రశ్నించగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి జిల్లా నాయకుడు మాధవను పోలీసులు అరెస్టు చేశారు.కావున తక్షణమే విడుదల చేయాలని కోరారు.లేనియెడల విద్యార్థి సంఘాలు,రైతుసంఘాలతో వామపక్ష పార్టీలతో పెద్దఎత్తున



ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులు రామనాయుడు,ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,సహాయ కార్యదర్శి రమేష్ బాబు,దళిత హక్కుల పోరాట సమితి మంచాల హరికుమార్,డప్పుకళాకారులసంఘం రెడ్డెప్ప,భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నిత్య పూజ స్వామి మహా శివరాత్రి తలనీలాల వేలం పాట

**సిద్ధవటం మేజర్‌న్యూస్** : కడప జిల్లా సిద్ధవటం మండలం వంతాటి పల్లి గ్రామం లంకమల అడవుల్లో వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం సంబంధించిన మహాశివరాత్రి సందర్భంగా (25.02.2025 నుండి 27.02.2025 వరకు అనగా 3 రోజులకు గాను)భక్తాదులచ్చే సమర్పించే తలనీలాలు వేలం పాట ఈ నెల 4వ తేదీ మంగళ వారం ఉదయం 11:00గంటలకుసిద్ధవటంశ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయశాఖఅధికారులసమక్షంలోబహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని కార్యనిర్వాహణాధికారి మోహన్ రెడ్డి తెలియజేశారు.ఈ వేలంపాటలోపాల్గొనదలచినవారుతలనీలలా కు లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించిపాటలోపాల్గొనాలన్నారుపాటముగిసినవెంటనే హెచ్చు పాటదారుడు పూర్తి మొత్తం చెల్లించి అచ్చు (డిపాజిట్ తో కలిపి) రశీదు పొందాలన్నారు. మిగిలినషరతులువేలం పాట సమయం లో తెలియజేస్తాము అని తెలిపారు.

# వైకాపా ఫీజుపోరుకు పిలుపునివ్వడం హాస్యాస్పదం

– టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పూరి రమేష్ విమర్శలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వైకాపా అధినేత మాజీ సీఎం వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఫిబ్రవరి 5న ఫీజుపోరు పేరిట చేస్తున్న దొంగ ఉద్యమాలను ఆపాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పూరి రమేష్ పేర్కొన్నారు.ఆదివారం మదనపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో 2 వేల కోట్లు బకాయిలు పెండింగులో పెట్టి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల జీవితాలు నాశనం చేశారని ఆరోపించారు.ఫీజు పోరు పేరుతో జగన్ రెడ్డి ధర్నాకు పిలుపునివ్వడం హాస్యస్పదంగా ఉందన్నారు.తెలుగుదేశం ప్రభుత్వంలో 16 లక్షల మంది విద్యార్థులకు రియంబర్స్మెంట్ ఇస్తే గత వైసిపి ప్రభుత్వంలో విడతల వారీగా తొమ్మిది లక్షల మంది విద్యార్థులకు మాత్రమే ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడంతో ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలలకే 788 కోట్లు విడుదల చేసి 10 లక్షల మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇప్పించి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకే దక్కుతుందన్నారు.జగన్మోహన్ రెడ్డి తన ఉనికిని చాటుకోవడానికి ఫీజుపోరు పేరుతో రోడ్డుపైకి రావాలని ప్రయత్నిస్తున్నా డని,ఫీజు పోరు పేరుతో రోడ్డుపై కొచ్చి దొంగ నాటకాలు ఆడితే జగన్మోహన్ రెడ్డిని విద్యార్థులు తరిమికొట్టడం ఖాయమని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కుమార్ శేఖర్,టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కె.రాజేష్,వక్కలగడ్డ రెడ్డిప్రసాద్,గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం పెన్నా నది ఒడ్డున వెలిసిన పురాతనమైన బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన5 సీసీ కెమెరాలనుఒంటిమిట్టసర్కిల్‌ఇన్స్పెక్టర్‌బాబు ప్రారంభించారు ఆయనకు ఆలయ సంప్రదాయాలతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ అన్ని దేవాలయాల్లో నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పురాతమైన బాల బ్రహ్మేశ్వర ఆలయంలో కెమెరాలు ఏర్పాటు చేయడం నేరాలు నివారించుటకు తోల్పడుతాయనిఅన్నారు శ్రీశైలందక్షిణ ముఖ ద్వారమైన సిద్ధవటం ఎంతో ప్రసిద్ధిగాంచిన గ్రామమని ఆలయ అభివృద్ధికిమరికొంతమందితోడ్పడాలనిఅన్నారు కడపక నగరానికి చెందిన గిరిధర్, అతి కారి సుబ్బరాయుడు సహకారంతో,40 వేల రూపాయలు వ్యవధితో కెమెరాలు ఏర్పాటుచేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమంలోఇన్చార్జిమండలఎస్సై శివప్రసాద్, ఏఎస్ఐ, సుబ్బరామచంద్ర, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# అక్రమంగా ఏర్పాటు చేసిన బంకులను ఖాళీ చేయించండి

– సీఐకి దేవాదాయశాఖ ఈఓ ఫిర్యాదు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి మాన్యం సర్వే నెంబర్ 488 నందు 1.14 ఎకరాల భూమిలో అక్రమంగా కొంతమంది బంకులు నిర్మించుకుని అక్రమంగా వ్యాపారం చేస్తున్నారని, వారిని వెంటనే ఖాళీ చేయించాలని దేవాదాయ శాఖ ఈఓ మునిరాజ బి.కొత్తకోట సీఐ జీవన్ గంగానాథ్ బాబుకి విజ్ఞప్తి చేశారు.ఆమేరకు ఆదివారం పోలీస్ స్టేషనులో హెడ్ కానిస్టేబుల్ రెడ్డెప్ప నాయక్ కి మెమొరాండం అందజేశారు.ఈ సందర్భంగా ఈవో మునిరాజ మాట్లాడుతూ ఎటువంటి దేవాదాయ శాఖ అనుమతులు లేకుండా దేవుని మాన్యంలో కొంత మంది బంకులు ఏర్పాటు చేసుకుని ఇష్టానుసారంగా వ్యాపారాలు చేసుకుంటున్నారు.ఖాళీ చేయమని పలుమార్లు తెలిపినప్పటికీ బేఖాతరు చేశారని,దీంతో పోలీసులనుఆశ్రయించడంజరిగిందన్నారు. పోలీసుల సహకారంతో దేవుని మాన్యంలో ఏర్పాటు చేసిన బంకులను తొలగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా బంకులు ఏర్పాటు చేసుకున్న వారు స్వతహాగా తొలగించి సహకరించాలని, లేనియెడల చట్టపరమైనచర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.